లచ్చయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బోయినపల్లి, జనవరి 18: తడగొండలో కంబాల లచ్చయ్య కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. లచ్చయ్య కొడుకు నాలుగు రోజుల క్రితం మృతి చెందగా, శనివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ చిందం రమేశ్, బీఆర్ఎస్ నాయకులు గుంటి శంకర్, హైమద్ హుస్సేన్ ఉన్నారు.

సేవాభావం అభినందనీయం

పేదలకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్, జనవరి 18: సామాజిక సేవా కార్యక్రమాలలో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ సూచించారు. శనివారం దారుల్ ఖైర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 39వ వార్డులో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్వాహకులతో కలిసి పేదలకు దుప్పట్లను పంపిణీ చేసి మాట్లాడారు. సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఇక్కడ మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల కృష్ణ, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎండీ ఇన్‌కేసర్‌బాబా, రఫీ, అన్సర్ అలీ, సలీంపాష ఉన్నారు.

కందుల కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు

చందుర్తి: సర్వే వివరాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

- సెంటర్లను గుర్తించి వసతులు కల్పించాలి
- క్వింటాల్‌కు రూ.7,550 మద్దతు ధర అందించాలి
- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్
- కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష
- పలు మండలాల్లో పథకాల సర్వే పరిశీలన

కలెక్టరేట్, జనవరి 18: గత వానకాలం సీజన్‌లో సాగు చేసిన కంది పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. కొనుగోలుకు అవసరమైన యాక్షన్ ప్లాన్‌ను అధికారులు అదనపు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,129 ఎకరాల్లో కంది పంట సాగు చేశారని, 6వేల క్వింటాళ్లకుపైగా దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాల్‌కు రూ.7,550 మద్దతు ధర తప్పనిసరిగా అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, డీసీఎంఎస్‌లలో అనువైన కొనుగోలు కేంద్రాలను గుర్తించాలని సహకార అధికారికి సూచించారు. సెంటర్ల నుంచి సమీపంలో ఉండే స్టోరేజ్ పాయింట్‌కు తరలించేందుకు వీలుగా రవాణా ఏర్పాట్లు చేసుకోవాలని, మార్క్ ఫెడ్ వద్ద అవసరమైన గన్నీ బ్యాగులు, వేయింగ్, తేమ యంత్రాలు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులు, ఎఫ్‌సీఐ గోదాంలు, ఇతర గోదాంల వద్ద అందుబాటులో ఉన్న స్థలాన్ని పరిశీలించి కందుల స్టోరేజ్ కోసం ఎంపిక చేయాలని సూచించారు. హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా మార్క్‌ఫెడ్ అధికారి హబీబ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలిబేగం, పౌర సరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి, శాఖ మేనేజర్ రజిత, వ్యవసాయ మార్కెట్ కమిటీల ఉన్నారు.

సాగుకు యోగ్యం కాని భూములను జాబితా నుంచి తొలగించాలి

వేములవాడరూరల్/ చందుర్తి/ కోనరావుపేట, జనవరి18: రైతు భరోసా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, సాగుకు యోగ్యం కాని భూములను జాబితా నుంచి తొలగించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శనివారం వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి, పట్టణంలోని 28,29 వార్డులతోపాటు చందుర్తి మండలం జోగాపూర్, కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీకి సంబంధించి చేస్తున్న సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసి, అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్, వేములవాడరూరల్, చందుర్తి, కోనరావుపేట తహసీల్దార్లు సుజాత, శ్రీనివాస్, విజయ ప్రకాశ్‌రావు, వేములవాడరూరల్, చందుర్తి ఎంపీడీవోలు శ్రీనివాస్, ప్రదీప్, నాయబ్, తహసీల్దార్లు, తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా నవోదయ పరీక్ష

వేములవాడలోని పరీక్ష కేంద్రంలో నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

తెలంగాణ చౌక్/వేములవాడ, జనవరి 18: జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2025-26 సంవత్సరానికిగాను ఆరో తరగతిలో ప్రవేశానికి జిల్లాలో శనివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు పరీక్షల నిర్వహణ అధికారి వెంకట్రావ్ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలో మూడు, వేములవాడలో రెండు పరీక్షల కేంద్రాలు ఏర్పాటు చేయగా, 954మంది విద్యార్థులకు గాను 740మంది హాజరైనట్లు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ కదిరే నీరజ, W/o. మహేష్, R/o. దుమాల గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ స్థలం దీని యొక్క విస్తీర్ణం: 242 చ||గ||, దీని సర్వే నెం: 867ఓ/1/1/1, లక్ష్మీపూర్, తాడూర్ గ్రామం, తంగళ్ళపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో కల దానిని నాక్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో. ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 18-01-2025 స్థలము: సిరిసిల్ల

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును.

No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

శంకరయ్య సేవలు ప్రశంసనీయం

పురస్కారాలు పొందిన విద్యార్థులతో హెచ్ఎం లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ నర్సయ్య, దాత శంకరయ్య

ముస్తాబాద్, జనవరి 18: పేద విద్యార్థుల చదువులను ప్రోత్సహిస్తున్న సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ జనపాల శంకరయ్య సేవలు ప్రశంసనీయమని హెచ్ఎం మద్దికుంట లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ గుండం నర్సయ్య పేర్కొన్నారు. ఆవునూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారంతోపాటు జ్ఞాపికలను సంస్థ అధ్యక్షుడు శంకరయ్యతో కలిసి హెచ్ఎం, జడ్పీటీసీ అందించారు. శాలువాతో సత్కరించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం జనపాలను ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో కోడం నారాయణ, బూర దేవానందం, పాఠశాల చైర్మన్ వెంకటేశ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

క్రీడా రంగానికి ప్రోత్సాహం

వేములవాడ, జనవరి 18: క్రీడా రంగానికి ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తున్నదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించి, మాట్లాడారు. యువత క్రీడలపై దృష్టి పెట్టి రాణించాలని సూచించారు. వచ్చే ఒలింపిక్ పోటీల్లో పాల్గొనేలా రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఇక్కడ వేములవాడ ఏఎస్పీ శేషాద్రి రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు మల్లారెడ్డి, బొడ్డు రాములు, తిరుపతి, పట్టణ సీఐ వీరాప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండిరాజు ఉన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

వేములవాడ రూరల్, జనవరి 18: అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం వేములవాడ మండల పరిషత్ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్‌కు భూమి పూజ చేసి, మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నదని, ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా అమలు చేస్తామని, కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తామన్నారు. 26న పథకాలు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఇక్కడ హౌసింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆటలతో మానసిక ఉల్లాసం

రుద్రంగి, జనవరి 18: క్రీడలతోనే మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని ఏఎంసీ చెర్మన్ చెలుకల తిరుపతి పేర్కొన్నారు. రుద్రంగిలోని ఫిట్‌నెస్ ఫ్రిక్ బ్యాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎర్రం గంగారాం-కాశమ్మల స్మారకార్థం నిర్వహించిన షటిల్ టోర్నీని శనివారం ప్రారంభించి, మాట్లాడారు. యువకులు, విద్యార్థులు విద్య, క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఇక్కడ కార్యదర్శి రాందాస్, నాయకులు ఎర్రం గంగనర్సయ్య, నంద్యాడపు వెంకటేష్, దువ్వాక గంగాధర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట తండాలో యువతి బలవన్మరణం

కోనరావుపేట, జనవరి 18: గోవిందరావుపేట తండాలో ఉరేసుకొని యువతి మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన బానోతు లక్ష్మణ్,భూలవ్వ దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరికి కొడుకుతోపాటు కూతురు గంగోత్రి (23) ఉన్నారు. కూతురు కొన్నేళ్లు ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్నది. మతిస్థిమితం కూడా సరిగ్గా ఉండడం లేదు. దవాఖానల్లో వైద్యం చేయించినా నయం కాలేదు. వారం రోజులుగా తలనొప్పితో బాధపడుతున్నది. శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు వేములవాడలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. తండ్రి లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- శాంతి భద్రతలున్న చోటే అభివృద్ధి సాధ్యం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- జిల్లా కేంద్రంలో కాకీ కిడ్స్ ప్రారంభం

మాట్లాడుతున్న విప్ ఆది శ్రీనివాస్, పక్కన ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి

రాజన్న సిరిసిల్ల, జనవరి 18 (నమస్తే తెలంగాణ): సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త ప్రయోగాలతో మోసాలకు పాల్పడుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. సైబర్ మోసగాళ్లను నియంత్రించడంలో పోలీసు యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను అభినందించారు. సైబర్ మోసాలపై ప్రజలను చైతన్యం చేసేందుకు జిల్లా పోలీసు కాకీ కిడ్స్ పేరిట చేపట్టిన వినూత్న కార్యక్రమాన్ని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ శేషాద్రినిరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం వివిధ పాఠశాల విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుంచే ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ మోసాలు, ఆన్‌లైన్ ఇతరత్రా సంఘటనలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. జరుగుతున్న మోసాలపై పోలీసులు చేస్తున్న సూచనలు, హెచ్చరికలను విద్యార్థులు పాటించాలని, తల్లి దండ్రులకూ అవగాహన కల్పించాలన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు చెప్పింది తప్పక పాటిస్తారన్న ఉద్దేశంతోనే సైబర్ నేరాలపై అవగాహన కోసం కాకీ కిడ్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. జిల్లాలోని పోలీసు సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చామని, వారితో జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని హితవు చెప్పారు. ఇక్కడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, గంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, ఏఎంసీ చైర్‌పర్సన్ వెల్ముల స్వరూప, సీఐలు కృష్ణ, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, ఆర్ఐలు మధూకర్, రమేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశం ఇవ్వండి

ఇల్లంతకుంట: మండల కేంద్రంలో పట్టభద్రులతో అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ►

ఎల్లారెడ్డిపేట/ ఇల్లంతకుంట, జనవరి 18: యువతకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు తనకు ఎమ్మెల్సీగా అవకాశమివ్వాలని కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు కోరారు. శనివారం ఎల్లారెడ్డిపేట, ఇల్లంతకుంట మండల కేంద్రాల్లో ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, పట్టభద్రులతో సమావేశమై, మాట్లాడారు. తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రతి మండలంలో పట్టభద్రుల సౌకర్యార్థం రిసోర్మెంట్ క్లబ్‌లను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఎల్లారెడ్డిపేటలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఎండీ లతీఫ్, మండల అధ్యక్షుడు మిట్టపల్లి లక్ష్మీనారాయణ, ఇల్లంతకుంటలో మండల ట్రస్మా అధ్యక్షుడు తూంకుంట శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మధుకర్ రెడ్డి, కోశాధికారి రమేశ్, ట్రస్మా సభ్యులు సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, పండరినాథ్, సత్యనారాయణ ఉన్నారు.

వాహనాల వేలంలో రూ. 6.90 లక్షల ఆదాయం

◄ వాహనాల వేలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల రూరల్, జనవరి 18: పలు కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాలు, సర్వీసులో లేని వస్తువుల వేలాన్ని పారదర్శకంగా నిర్వహించామని, ప్రభుత్వానికి రూ.6.90 లక్షల ఆదాయం వచ్చినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన కార్యక్రమంలో మొత్తం 54 వాహనాలను వేలం వేయగా, రూ.5.36లక్షలు, జిల్లాలోని పోలీస్‌స్టేషన్లలో సర్వీసులో లేని కిట్ ఆర్టికల్స్, పాతబడిన టెంట్లు, ఇనుప సామగ్రి, జనరేటర్ మొదలైన వస్తువులకు వేలం ద్వారా రూ.1.54లక్షలు వచ్చినట్లు తెలిపారు. నగదును ప్రభుత్వ ఖాతాలో జమచేసినట్లు వివరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ మురళికృష్ణ, ఆర్ఐలు మధుకర్, రమేశ్ పాల్గొన్నారు.

జీవనోపాధి కోసం వస్తే ప్రాణమే పోయింది

- వేములవాడలో ఇటీవల యువకుల దాడిలో గాయపడిన రాజేందర్ మృతి
- నిందితుల కోసం పోలీసుల గాలింపు

వేములవాడ, జనవరి 18: పొట్టచేతపట్టుకొని జీవనోపాధి కోసం వేములవాడకు వచ్చి, యువకుల దాడిలో ఇటీవల గాయపడ్డ ఏసునూరి రాజేందర్, చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మంచిర్యాల జిల్లా జెండా వెంకటాపురం గ్రామానికి చెందిన ఎసుకూరి రాజేందర్ (27) పదేళ్ల క్రితమే తల్లిదండ్రులను కోల్పోయాడు. ఉన్న ఒక్క సోదరికి వివాహం చేయగా, స్థానికంగా ఉపాధి లేకపోవడంతో బతుకుదెరువు కోసం వేములవాడలోని ఓ మామిడి తోటలో పనిచేసేందుకు 15 రోజుల క్రితమే వచ్చాడు. అయితే ఈ నెల 15న రాజన్నను దర్శించుకునేందుకు స్నేహితుడితో కలిసి బైక్‌పై వెళ్లాడు. అయితే వేకువజామున దారితప్పి, భగవంతరావు నగర్‌లోని ఓ ఫంక్షన్‌హాల్ వద్దకు వెళ్లారు. అక్కడ ఉన్న నలుగురు యువకులు వీరిని గమనించి, 'మీరు ఎవరు..? ఎక్కడి నుంచి వచ్చారు..? అని అడిగారు. దొంగలుగా భావించి చితకబాదారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి తీవ్రంగా గాయపడిన రాజేందర్, అతని స్నేహితుడిని వరంగల్ ఎంజీఎంకు తరలించారు. రాజేందర్ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు. కాగా, సీసీ పుటేజీ ఆధారంగా రాజేందర్‌పై దాడి చేసిన నలుగురు యువకులపై కేసు నమోదు చేసి, వారి కోసం విస్తృతంగా గాలిస్తున్నట్లు సీఐ తెలిపారు.

దరఖాస్తులకు ఆహ్వానం

కోనరావుపేట, జనవరి 18: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలకు డే వాచ్ ఉమెన్ పోస్టు భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి మురళీనాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న మహిళా అభ్యర్థులు 24వరకు మండల కేంద్రలోని మానవ వనరుల కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

స్టడీ మెటీరియల్ అందజేత

కోనరావుపేట, జనవరి 18: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 32 మంది పదో తరగతి విద్యార్థులకు శనివారం వెంకట్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశం సుమారు రూ.12వేల విలువైన స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. విద్యార్థులు మంచి భవిష్యత్ నిర్మించుకోవాలని సూచించారు. ఇక్కడ ఏఈవో మురళీనాయక్, ప్రధానోపాధ్యాయులు ఆడెపు రాజేశం, ఫౌండేషన్ మేనేజర్లు ప్రతాప్, శంకర్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన

బోయినపల్లి, జనవరి 18: కోరెం ప్రాథమిక పాఠశాల విద్యార్థినులకు ఆపద సమయాల్లో రక్షణ పొందే విధానంపై షీ టీం సిబ్బంది శనివారం అవగాహన కల్పించారు. సేఫ్ టచ్, 100 డయల్ పై వివరిస్తూనే, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే షీ టీం ఫోన్ నంబర్ 8712656425కు ఫోన్ చేయాలని కోరారు.

తెలంగాణచౌక్, జనవరి 18: సిరిసిల్ల గీతానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సీఐ కృష్ణ ఆధ్వర్యంలో షీటీం సభ్యులు విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే గుర్తించి తల్లిదండ్రులకు తెలియజేయాలని, తమకూ సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే బాలల హక్కులు, బాల్యవివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై వివరించారు.

జడ్పీ డిప్యూటీ సీఈఓ విచారణ

గంభీరావుపేట, జనవరి 18: గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీలో నిధులు దుర్వినియోగం జరిగిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంగళి చంద్రమౌళి ఫిర్యాదు మేరకు శనివారం గ్రామంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ విచారణ చేపట్టారు. రికార్డులు పరిశీలించి పలువురి వాంగ్మూలాలు స్వీకరించారు. విచారణలో ఎంపీడీఓ రాజేందర్, ఎంపీఓ రాజేశ్వర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు ఉన్నారు.

'రోడ్డు భద్రత' ను తెలుసుకోవాలి

ఎల్లారెడ్డిపేట, జనవరి 18: రోడ్డు భద్రత నియమాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని జిల్లా మోటారు వాహన తనిఖీ అధికారి వంశీధర్ తెలిపారు. శనివారం దుమాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలకు కారణాలపై వివరించారు. వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిబంధనల గురించి తెలియజేశారు. ఇక్కడ సహాయ మోటారు తనిఖీ అధికారి పృథ్వీరాజ్, ప్రధానోపాధ్యాయుడు ఉన్నారు.

బైక్ ర్యాలీని విజయవంతం చేద్దాం

తెలంగాణ చౌక్, జనవరి 18: రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆదివారం సిరిసిల్ల పట్టణంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేద్దామని టౌన్ సీఐ కృష్ణ పేర్కొన్నారు. ఉదయం 7 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని, కొత్త బస్టాండ్ నుంచి మానేరు వాగు వద్ద బతుకమ్మఘాట్ దాకా కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి రావాలని ఒక ప్రకటనలో సూచించారు.

మందుబాబులకు జైలు శిక్ష

వేములవాడ, జనవరి 18: వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన పలువురికి కోర్టు జైలు శిక్ష విధించిందని వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల మద్యం తాగి వాహనాలు నడిపిన 75 మందిని వేములవాడ కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు. ఇందులో ఏడుగురికి మూడు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.2500 జరిమానా, నలుగురికి రెండు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.2500 జరిమానా, ఐదుగురికి ఒక్కరోజు జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.2500 జరిమానా విధించినట్లు తెలిపారు. మిగిలిన 41 మందికి రూ. 1500 చొప్పున, 18 మందికి రూ.2500 చొప్పున జరిమానాను విధించినట్లు సీఐ వివరించారు.

రూరల్ సర్కిల్ పరిధిలో

బోయినపల్లి, జనవరి 18: వేములవాడ రూరల్ సర్కిల్ పరిధిలోని బోయినపల్లి, వేములవాడ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇటీవల మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడ్డ పలువురికి కోర్టు జైలు శిక్ష, జరిమానా విధించినట్లు రూరల్ సీఐ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇద్దరికి 5 రోజులు జైలుశిక్ష, జరిమానా, మరో ఇద్దరికి 2 రోజులు జైలు, జరిమానా, మిగితా 28 మందికి రూ.64వేల జరిమానా విధించినట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన కేసులో 10 మందికి ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు.

శీలం స్వామికి సన్మానం

సన్మానిస్తున్న కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్, నాయకులు

ముస్తాబాద్, జనవరి 18: జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ముస్తాబాద్‌కు చెందిన శీలం స్వామిని బీఆర్ఎస్ నేతలు, కేటీఆర్ సేన నాయకులు శనివారం సన్మానించారు. ఇక్కడ కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, మైనారిటీ నాయకులు ఎండీ జహంగీర్ కేటీఆర్ సేన మండలాధ్యక్షుడు వంగూరి దిలీప్, సోషల్ మీడియా మండలాధ్యక్షుడు ఎరుపుల సాయితేజ, సత్యం గౌడ్ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఇష్ట పడి చదవాలి

ఇల్లంతకుంట, జనవరి 18: ప్రతి విద్యార్థి ఇష్ట పడి చదివినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై. శ్రీనివాస్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి అధ్యాపకులు చెప్పి పాఠాలను శ్రద్ధగా వినాలని, ఒక గోల్ ఏర్పాటు చేసుకుని సాధించేందుకు ఇష్ట పడి చదవాలన్నారు. అనంతరం కళాశాల రికార్డులను, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ దేవరాజం అధ్యాపకులు ఉన్నారు.

బస్సు ఢీకొని మహిళ మృతి

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 18: ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన శనివారం జగిత్యాల పట్టణంలో జరిగింది. జగిత్యాల టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన తిరుపతమ్మ(40) పాత కలెక్టరేట్ ప్రాంతంలోని ఓ డెయిరీలో పెరుగు ప్యాకెట్ కొనుగోలు చేసి కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారి దాటుతున్నది. ఈ క్రమంలో జగిత్యాల వైపు నుంచి వచ్చిన బస్సు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. జగిత్యాలలోని దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందిందని, తిరుపతమ్మ తమ్ముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.